ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
డాక్టర్ బీఆర్ అంబేడ్కర్
కోనసీమ
జిల్లా వార్తలు
శనివారం 6 ఏప్రిల్ 2024 | 5



రంజాన్ వేళలు
ఇఫ్తార్ (శని) సా.6.25
సహరీ (ఆది) ఉ.4.31

ఎండా కాలమ్

	గరిష్ఠం	కనిష్ఠం
అమలాపురం	35	28



మండపేట మండలంలో వరి కోతల దృశ్యం

సన్న రకాల దాళ్వా వరికోతలు ప్రారంభం

మండపేట, ఏప్రిల్ 5: దాళ్వా వరికోతలు ప్రారంభమయ్యాయి. మండపేట నియోజకవర్గ పరిధిలో 45 వేల ఎకరాలకుపైబడి వరిసాగు జరుగుతుండగా ప్రస్తుతం సన్నరకాలు కోతలకు వచ్చాయి. మొత్తం సాగులో 90 శాతం మేర రైతులు ఎంటీయు, 3626 బొండాల రకాలను సాగుచేశారు. మరో పది శాతం మేర 1121 వంటి సన్నరకాలు సాగు చేశారు. తొలి దశలో మండపేట నియోజకవర్గ పరిధిలోని మండపేట మండలం, కపిలేశ్వరపురం, రాయవరం, మండలాల్లో దాళ్వా వరికోతలు ప్రారంభమయ్యాయి. ముందుగా ఊడ్చిన పంట చేతికి రావడంతో సన్నరకాలు కోతలు జరుగుతున్నాయి. మరో వారం రోజుల్లో కోతలు ముమ్మరంగా జరుగుతాయని రైతులు చెబుతున్నారు. ప్రస్తుతం కూలీల దొరకని నేపథ్యంలో కోత మిషన్లు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.



యండగండిలో ఈనిక దశలో ఉన్న వరి పొలం

20 వరకూ సాగునీరివ్వండి మహాప్రభో

కె.గంగవరం, ఏప్రిల్ 5: ఈనిక దశలో ఉన్న వరి పొలాలకు సాగునీటి అవసరం ఎక్కువ. అయితే ప్రస్తుతం పంట కాలువల్లో నీటిమట్టం తగ్గిపోయింది. ఈ దశలో కావాల్సినంత సాగునీరు లేకపోతే పంట నష్టం ఊహించని విధంగా ఉంటుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని పామర్రు, యండగండి, అముజూరు గ్రామాల్లో సుమారు 3 వేల ఎకరాల్లో వరి సాగు చేశారు. ప్రస్తుతం పొలాలు ఈనిక దశకు చేరుకున్నారు. ఉన్నట్టుండి పంట పొలాల్లో సాగునీరు తగ్గిపోయింది. దీంతో రైతులు తమ పంటలు ఏమైపోతాయోనని వాపోతున్నారు. ఏప్రిల్ 20 వరకూ సాగునీరు అందిస్తే తమ పంటలు గట్టెక్కుతాయని చెబుతున్నారు. ఈనెల 20 వరకూ సాగునీరు సరఫరా చేసి తమ పంటలను రక్షించాలని వేడుకొంటున్నారు.



కలెక్టరేట్‌లో బాబూజగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ శుక్లా

అణగారినవర్గాల ఆశాజ్యోతి బాబూజగ్జీవన్‌రామ్

అమలాపురంటౌన్, ఏప్రిల్5: అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, పరిపాలనా దక్షుడిగా స్వాతంత్ర్య సమరయోధుడిగా బాబూజగ్జీవన్‌రామ్ చరిత్రలో నిలుస్తారని కలెక్టర్ హిమాన్షుశుక్లా పేర్కొన్నారు. సమతావాదిగా పేరొందిన జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని కలెక్టరేట్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. గాంధీజీ చేపట్టిన సత్యాగ్రహం, క్విట్ ఇండియా ఉద్యమాల్లో పాల్గొని ఆయన జైలుకు వెళ్లారని వివరించారు. భారతదేశ ఉపప్రధానిగా ఆయన అందించిన సేవలు మరువరానివన్నారు. ఈ కార్యక్రమంలో జేసీ ఎస్.నుపూర్‌అజయ్, డీఆర్వో ఎం.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎస్.మనోహర్, జిల్లా సాంఘిక సంక్షేమ సాధికారిత అధికారిణి పి.జ్యోతిలక్ష్మీదేవి, వసతిగృహ విద్యార్థులు పాల్గొన్నారు.

ఎస్పీ కార్యాలయంలో..



జిల్లా పోలీసు కార్యాలయంలో బాబూజగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి ఎస్పీ ఎస్.శ్రీధర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ ఎస్.ఖాదర్‌బాషా, దిశ డీఎస్పీ వై.గోవిందరావు, ఏఆర్ డీఎస్పీ విజయసారధి, ఎస్బీ ఇనస్పెక్టర్లు వి.శ్రీనివాస్, బి.రాజశేఖరరావు తదితరులు పాల్గొన్నారు. బండారులంకలోని కాంగ్రె పార్టీ కార్యాలయం వద్ద జిల్లాశాఖ అధ్యక్షుడు కామన ప్రభాకరరావు ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకల్లో ఏఐసీసీ సభ్యుడు యార్లగడ్డ రవీంద్ర, పీసీసీ ప్రధాన కార్యదర్శులు మాచవరపు శివన్నారాయణ, అయితాబత్తుల సుభాషిణి తదితరులు పాల్గొన్నారు. గడియార స్తంభం సెంటర్‌లో మాదిగల పొలిటికల్ జేఏసీ, డాక్టర్ బాబూజగ్జీవన్‌రామ్ ఎంప్లాయిస్ యూనియన్, ఎంఈఎఫ్‌ల ఆధ్వర్యంలో జరిగిన జయంతి వేడుకలకు మడికి శ్రీరాములు అధ్యక్షత వహించగా ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్, ఆయా సంఘ నాయకులు మడికి సత్యనారాయణ, తెన్నేటి రాజబాబు, మట్టా నాగేశ్వరరావు, జంగా బాబూరావు తదితరులు పాల్గొన్నారు.

గెలుపే లక్ష్యంగా ముందుకు..

- అభ్యర్థుల విజయం కోసం త్వరలో సమన్వయ కమిటీలు
- టీడీపీ, జనసేన, బీజేపీలతో జిల్లా నుంచి గ్రామస్థాయి వరకు కమిటీల ఏర్పాటు
- వివరాలు వెల్లడించిన టీడీపీ పొలిట్‌బ్యూరో సభ్యుడు రెడ్డి సుబ్రహ్మణ్యం
- తొలి సమన్వయ భేటీకి నలుగురు అభ్యర్థులు డుమ్మా




సమన్వయ కమిటీ సమావేశంలో కూటమి అభ్యర్థులు, నేతల సంఘీభావం

అమలాపురం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల్లో కోనసీమ జిల్లాలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థుల విజయం కోసం, గెలుపే లక్ష్యంగా జిల్లా, నియోజకవర్గ, మండలాల స్థాయిలో మూడు పార్టీల ప్రతినిధులతో సమన్వయ కమిటీలను ఏర్పాటుచేసి ఎన్నికల్లో వ్యూహాత్మకంగా అడుగులు వేస్తామని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు, శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం వెల్లడించారు. ఎన్నికల్లో సహకరించే కీలక వ్యక్తులతో సమన్వయ కమిటీలను ఏర్పాటుచేయడం జరుగుతుందన్నారు. రోజువారీగా జిల్లా స్థాయి నుంచి గ్రామ స్థాయి వరకు జరుగుతున్న పార్టీ అభ్యర్థుల ప్రచారాలు, ఇతర సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కార లక్ష్యంతో ఈ కమిటీలు పనిచేస్తాయని సుబ్రహ్మణ్యం పేర్కొన్నారు. అమలాపురంలోని మెట్ల రమణబాబు స్వగృహంలో కోనసీమ జిల్లాస్థాయి టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి అభ్యర్థులు, పార్టీ నాయకులతో ఏర్పాటుచేసిన తొలి సమన్వయ భేటీకి జిల్లా పార్టీ అధ్యక్షురాలు రెడ్డి అనంతకుమారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల్లో చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు తిప్పి కొట్టడానికి పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున వైసీపీ చేస్తున్న అక్రమాలపై కొత్తగా ప్రకటించే సమన్వయ కమిటీల నేతలు ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి వారి అక్రమాలను ఎండగట్టాలని ఆయన సూచించారు. రానున్న రోజుల్లో సమన్వయ కమిటీల ద్వారా అభ్యర్థుల ప్రచార శైలిని మోనిటరింగ్ చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్టు జిల్లా అధ్యక్షురాలు అనంతకుమారి చెప్పారు. కోనసీమలో పోటీ చేస్తున్న ఎంపీ అభ్యర్థి హరీష్‌మాధుర్‌తోపాటు ఐదుగురు టీడీపీ అభ్యర్థులు, ఇద్దరు జనసేన అభ్యర్థులకు అఖండ విజయం చేకూర్చాల్సిందిగా ఆమె ఆయా పార్టీల కేడర్‌ను కోరారు. జిల్లా బీజేపీ అధ్యక్షుడు యాళ్ల దొరబాబు మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు కోనసీమ జిల్లాలో బీజేపీతోపాటు అనుబంధ సంఘాల కేడర్ ఉమ్మడి అభ్యర్థుల విజయానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తుందని స్పష్టంచేశారు. టీడీపీ ఎమ్మెల్యే, మండపేట అభ్యర్థి వేగుళ్ల జోగేశ్వరరావు మాట్లాడుతూ అధికార పార్టీ చేస్తున్న అవినీతి, అక్రమాలపై పోరాడడానికి తాను సిద్ధంగా ఉన్నానని, ఎక్కడ ఏం జరిగినా ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేసి వారి అక్రమాలను అరికట్టడానికి సిద్ధంగా ఉన్నట్టు ప్రకటించారు. జనసేన, బీజేపీ సహకారంతో ఎన్నికల్లో ముందుకు వెళతానని పేర్కొన్నారు. లోక్‌సభ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎంపీ, ఏడు అసెంబ్లీ స్థానాలను టీడీపీ, జనసేన నేతలు చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌కు కానుకగా ఇస్తానని చెప్పారు. మూడు పార్టీల నేతలతో అభ్యర్థులు సమన్వయం చేసుకుని ముందుకు సాగేవిధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నామని, ఇప్పటికే ఆ పార్టీ నాయకులంతా సంపూర్ణ సహకారం అందిస్తున్నట్టు తెలిపారు. అమలాపురం టీడీపీ అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ త్వరలో సమన్వయ కమిటీల ఏర్పాటు ద్వారా పటిష్టమైన నాయకత్వంతో ఎన్నికల ప్రచార ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు వెళ్తానన్నారు. రామచంద్రపురం టీడీపీ అభ్యర్థి వాసంశెట్టి సుభాష్‌తోపాటు సమన్వయ కమిటీ సమావేశంలో జడ్పీ మాజీ చైర్మన్ నామన రాంబాబు, టీడీపీ నాయకులు మెట్ల రమణబాబు, అల్లాడ స్వామినాయుడు, పెచ్చెట్టి విజయలక్ష్మి, జనసేన నాయకులు యేడిద శ్రీను, గుద్దటి జమ్మి, లింగోలు పండు, ఆకుల బుజ్జి, వాసంశెట్టి కుమార్, బీజేపీ నాయకులు మోకా వెంకట సుబ్బారావు, పాలూరి సత్యానందంలతోపాటు ఆయా పార్టీల నాయకులు పాల్గొన్నారు. అయితే తొలిసారిగా ఏర్పాటుచేసిన సమన్వయ భేటీకి టీడీపీ అభ్యర్థులు బండారు సత్యానందరావు, దాట్ల బుచ్చిబాబు, జనసేన అభ్యర్థులు గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్ గైర్హాజరయ్యారు.







అమలాపురంలో రంజాన్ చివరి శుక్రవారం ప్రత్యేక ప్రార్థనలు

అమలాపురం టౌన్, ఏప్రిల్ 5: అమలాపురం మొల్లాముస్తఫా మసీదులో రంజాన్ మాసం చివరి శుక్రవారం కావడంతో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. పవిత్ర రంజాన్ మాసంలో ఉపవాస దీక్షలు, నమాజులు పవిత్రమైనవని ఈ సందర్భంగా మౌలానాలు పేర్కొన్నారు. పట్టణంలో ప్రసిద్ధమైన మొల్లాముస్తఫా మసీదులో ఇమామ్ హజరత్ మౌలానా మహమ్మద్ రజ్జాసాహెబ్, మహమ్మద్ సద్దాంసాహెబ్ ఆధ్వర్యంలో ప్రార్థనలు జరిగాయి. ప్రార్థనల్లో మసీదు కమిటీ ప్రతినిధులు ఎండీ అమీర్, ఎండీ ఆజామ్, ఎండీ బషీర్, ఎంఎంకేజీ మొహిద్దీన్, అబ్బాస్, ఖాదర్‌వలీ, నిజాం, ఎస్.లాల్, వలీ, జీఎం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

తవ్వుడే.. తవ్వుడు!



వాడపల్లి లంక భూముల్లో యథేచ్ఛగా మట్టి తవ్వకాలు

ఆత్రేయపురం, ఏప్రిల్ 5: ఓవైపు ఎన్నికల హోరు... ఇంకోవైపు మట్టి తవ్వకాల జోరు అన్నట్టు తయారైంది. ఎక్కడ చూసినా లంక మట్టి తవ్వి తరలించుకుపోతున్న దృశ్యాలే కనిపిస్తున్నాయి. మరీ ముఖ్యంగా కొత్తపేట నియోజకవర్గంలో పలువురు అక్రమార్కులు కన్జర్వెన్సీ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారు. రాత్రి, పగలు తేడా లేకుండా ఎక్కడబడితే అక్కడ లంకలను కొల్లగొడుతున్నారు. లంక మట్టిని ప్రతి నిత్యం లారీలు, ట్రాక్టర్లలో యథేచ్ఛగా ఇటుక బట్టీలు, ఇళ్ల స్థలాల మెరక, రియల్ ఎస్టేట్ అవసరాల కోసం తరలించేస్తున్నారు. లంకల్లో మట్టి తవ్వకాలు నిషేధం. హెడ్ వర్క్స్, రెవెన్యూ, మైనింగ్ శాఖల అధికారుల పర్యవేక్షణ కొరవడడంతో గోదావరి నదీగర్భంలోని లంకలను విచ్చలవిడిగా తవ్వేస్తూ కొందరు లక్షలాది రూపాయలు ఆర్జిస్తున్నారు. లంకల్లో సాగుచేసుకుని జీవనం సాగించాల్సిన రైతులు గోదావరికి ఆనుకుని నాలుగు అడుగుల మేర మట్టిని తవ్వుకునేందుకు అనుమతిస్తూ అక్రమార్కులకు అమ్మేస్తున్నారు. ఎన్నికల కోడ్ హడావుడిలో ఉన్న యంత్రాంగం పరోక్షంగా సహకరిస్తుండడంతో ఈ దందాకు అడ్డూఅదుపూ లేకుండా పోయింది. ముఖ్యంగా ఆత్రేయపురం మండలంలోని వాడపల్లి లంకల్లో వారం రోజులుగా మట్టి తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. గోదావరిని ఆనుకుని మట్టిని తవ్వేస్తున్నారు. అక్రమ తవ్వకాలపై కొందరు లంక రైతులు ఉన్నతాధికారులకు సైతం ఫిర్యాదు చేశారు. వాడపల్లి లంకలోకి లారీలు వెళ్లాలంటే రావులపాలెం, జొన్నాడ, చొప్పెల్ల లాకుల మీదుగా వెళ్లాలి. రెవెన్యూ అధికారులకు సమాచారం తెలిసి అక్కడికి వెళ్లినా అక్రమ తవ్వకాలను నిరోధించలేకపోతున్నారనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.



ఆత్రేయపురం మండలం వాడపల్లి లంక నుంచి అక్రమంగా తరలిపోతున్న లంక మట్టి దృశ్యాలు



ఎదుర్లంక వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న పోలీసులు

చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు : ఎస్పీ

అమలాపురం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లాలోని ప్రధాన చెక్‌పోస్టుల వద్ద విస్తృత తనిఖీలు నిర్వహిస్తున్నట్టు జిల్లా ఎస్పీ ఎస్.శ్రీధర్ తెలిపారు. జిల్లాలోని జొన్నాడ, గోపాలపురం, బొబ్బర్లంక, దిండి, ఎదుర్లంక, నర్సాపురపుపేట చెక్‌పోస్టుల్లో తనిఖీలు ముమ్మరం చేశామన్నారు. ట్రైనీ డీఎస్పీ విష్ణుస్వరూప్ ఆధ్వర్యంలో సిబ్బంది జొన్నాడ చెక్‌పోస్టు వద్ద అమలాపురం డీఎస్పీ ఎం.మహేశ్వరరావు ఆధ్వర్యంలో సిబ్బంది ఎదుర్లంక, అంతర్‌రాష్ట్ర ఇంటిగ్రేటెడ్ చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు నిర్వహిస్తున్నారన్నారు. దీనిలో భాగంగా శుక్రవారం పి.గన్నవరం పరిధిలో పొదలాడ కెనాల్ రోడ్డులో ఎఫ్ఎస్టీ, జిల్లా పోలీసుల తనిఖీల్లో రూ.1.95 లక్షలు సీజ్ చేశామన్నారు. ఎస్ఈబీ ఆధ్వర్యంలో విస్తృతంగా దాడులు నిర్వహించి ఎనిమిది మందిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి 365 డ్యూటీ పెయిడ్ లిక్కర్ బాటిళ్లను, 67.5 లీటర్ల ఐఎంఎల్, 24 ఎన్‌డీపీ లిక్కర్ బాటిళ్లు, 25 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకుని 500 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసి ఏడు కేసులు నమోదు చేసినట్టు ఎస్పీ తెలిపారు. ఈ నెల 4న జొన్నాడ చెక్‌పోస్టు వద్ద రూ.1.98 లక్షలు సీజ్ చేసినట్టు తెలిపారు.

ఇంటర్ జవాబుపత్రాల మూల్యాంకనం పూర్తి

అమలాపురం టౌన్, ఏప్రిల్ 5: అమలాపురం ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో చేపట్టిన ఇంటర్మీడియట్ పరీక్ష జవాబు పత్రాల మూల్యాంకన ప్రక్రియ శుక్రవారంతో ముగిసినట్టు జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి వనుము సోమశేఖరరావు తెలిపారు. మూల్యాంకన ప్రక్రియ ఐదు విడతలుగా నిర్వహించామన్నారు. అన్ని సబ్జెక్టులకు సంబంధించి వివిధ జిల్లాల నుంచి వచ్చిన 1,33,865 జవాబు పత్రాలను 430 మంది అసిస్టెంట్ ఎగ్జామినర్లు దిద్దడం జరిగిందన్నారు. 82 మంది స్క్రూటినైజర్లు ఆ పేపర్లను స్క్రూటినీ చేశారు. 82 మంది చీఫ్‌ఎగ్జామినర్లు, 13 మంది అసిస్టెంట్ క్యాంపు ఆఫీసర్స్, ఇద్దరు చీఫ్ కోడింగ్ ఆఫీసర్లు మూల్యాంకనంలో పాల్గొన్నారు. ఇంటర్మీడియట్ విద్యామండలి ప్రకటించిన గడువులోగా మూల్యాంకనం పూర్తిచేశామన్నారు. స్కాన్ ఇన్‌చార్జి, కోఆర్డినేటర్లు ఇదే కేంద్రంలో మార్కులను పోస్టు చేశారు. అధికారుల అంచనాల ప్రకారం ఈనెల 2వ వారంలో పరీక్షా ఫలితాలు విడుదల చేసే అవకాశం ఉంది. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా మూడు జిల్లాలుగా ఏర్పడిన తర్వాత జిల్లాలో ఇంటర్మీడియట్ స్పాట్ వాల్యూయేషన్ సెంటర్ నిర్వహించడం ఇదే మొదటిసారని తెలిపారు.


వాడపల్లిలో ఘనంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు

పవన్ రెండో విడత పర్యటన ఖరారు

ప్రేమజంట ఆత్మహత్య

ఎండ తీవ్రతకు బయటకు వస్తున్న సర్పాలు

- 7లో



త్వరలో అమలాపురంలో బాబు, పవన్ ఉమ్మడి రోడ్‌షో

జనసేన ఇన్‌చార్జులు పార్టీ మారడంపైనా బాబుతో దుర్గేష్ చర్చ

రాజమహేంద్రవరం, ఏప్రిల్ 5 (ఆంధ్రజ్యోతి): త్వరలో తాను, పవన్‌కల్యాణ్ కలసి అమలాపురం, ఉండి, పాలకొల్లు నియోజకవర్గాల్లో ఉమ్మడిగా రోడ్ షోలు నిర్వహిస్తామని తెలుగుదేశం పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం నల్లజర్లలోని ప్రియాంక కన్వెన్షన్‌లో శుక్రవారం రాజమహేంద్రవరం పార్లమెంట్ పరిధిలోని పార్టీ నేతలు, అభ్యర్థులతో చంద్రబాబు ఎన్నికల నేపథ్యంలో సమీక్షించారు. ఈ సమావేశంలో పలువురు జిల్లా నేతలతోపాటు నిడదవోలు కూటమి అభ్యర్థి, ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా జనసేన అధ్యక్షుడు కందుల దుర్గేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు, దుర్గేష్ మధ్య కోనసీమ జిల్లాకు సంబంధించిన విషయాలపైనా చర్చ జరిగింది. అమలాపురం, ముమ్మిడివరం జనసేన ఇన్‌చార్జిలు పార్టీ మారడంపై దుర్గేష్ ప్రస్తావించగా త్వరలో అక్కడ పార్టీ ఇన్‌చార్జిలను పెట్టడం అవసరం అని చంద్రబాబు కూడా అభిప్రాయపడ్డారు. అంతేకాకుండా త్వరలో తాను, పవన్ కలసి అమలాపురం, ఉండి, పాలకొల్లు నియోజకవర్గాల్లో ఉమ్మడిగా రోడ్ షోలు నిర్వహిస్తామని చెప్పారు. టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అధికారంలోకి వస్తుంది. మన ప్రభుత్వం ఏర్పడుతుందని బాబు స్పష్టం చేశారు. మొత్తం మీద అటు కోనసీమ, ఇటు కొత్త తూర్పుగోదావరి జిల్లాలో చంద్రబాబు పర్యటనతో టీడీపీతోపాటు జనసేనలోనూ జోష్ పెరిగింది. చంద్రబాబు పర్యటన, సమీక్షలు ప్రచార హోరును ఉధృతం చేసే విధంగా ఉత్సాహానిచ్చిందని టీడీపీ శ్రేణులు పేర్కొంటున్నాయి.

'కూటమి ప్రభుత్వంలో బలహీనవర్గాలకు రక్షణ చట్టం'

మలికిపురం, ఏప్రిల్5: రాబోయే టీడీపీ, జనసేన, బీజేపీ ఉమ్మడి ప్రభుత్వంలో బలహీనవర్గాలకు రక్షణ చట్టం రాబోతోందని కూటమి అభ్యర్థి దేవ వరప్రసాద్ అన్నారు. కత్తిమండలో క్లస్టర్-6 ఇన్‌చార్జి కోళ్ల జయేంద్రకృష్ణ అధ్యక్షతన జరిగిన జయహో బీసీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న దేవ వరప్రసాద్ మాట్లాడుతూ బీసీ రక్షణ చట్టాన్ని కేంద్రంలో చట్టం చేయిస్తామని అన్నారు. గత ఐదేళ్లలో వైసీపీ పాలన కక్ష సాధింపుతో బలహీనవర్గాల వారికి అనేక అరాచకాలు అకృత్యాలకు గురిచేసిందన్నారు. ఎంతోమంది బలహీనవర్గాల వారు ప్రాణాలు కోల్పోయారని, అకృత్యాలకు గురయ్యారన్నారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్మార్గాలకు తావులేకుండా బలహీనవర్గాలకు రక్షణగా ఈ చట్టం ఉంటుందన్నారు. ఉమ్మడి ప్రభుత్వం బలహీనవర్గాల పట్ల ప్రత్యేక చర్యలు తీసుకుంటుందన్నారు. సమావేశంలో ముదునూరి చినబాబురాజు, గుండుబోగుల పెదకాపు, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, కాపిశెట్టి కనకేశ్వరరావు, మంగెన భూదేవి, బందెల పద్మ, రాపాక నవరత్నం, చాగంటి స్వామి, దిరిశాల బాలాజీ, స్థానిక సర్పంచ్ ఆరేటి రంగనాయకులు పాల్గొన్నారు.



జయహో బీసీ సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి దేవ వరప్రసాద్



వాడపల్లిలో ఘనంగా ప్రారంభమైన అధ్యయనోత్సవాలు



చతుర్వేద పారాయణం, ద్రవిడ వేద పారాయణం నిర్వహించిన వేద పండితులు

ఆకట్టుకున్న సాంస్కృతిక ప్రదర్శనలు

ఆత్రేయపురం, ఏప్రిల్ 5: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవాలకు ముందుగా నిర్వహించే అధ్యయనోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజైన శుక్రవారం ఉదయం వసంత మండపంలో చతుర్వేద పారాయణ, ద్రవిడ వేద పారాయణలను వేద పండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం మేళతాళ మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్ఛారణల నడుమ స్వామివారి పల్లకి మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. వాయిద్య కళాకారుల ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రి చంగోలం పారాయణం జరిపారు. ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.


స్వామివారి పల్లకి మహోత్సవం

విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్న బైక్

- అక్కడికక్కడే యువకుడి మృతి
- గాయాలతో బయటపడ్డ మరొకరు




శ్రీరామ్ (ఫైల్‌ఫొటో)

ముమ్మిడివరం/అంబాజీపేట, ఏప్రిల్ 5: డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నగర పంచాయతీ బొండాయికోడు సమీపంలో శుక్రవారం జరిగిన ప్రమాదంలో ఒక యువకుడు మృతి చెందాడు. అపోలో ఫార్మసీలో పని చేస్తున్న అంబాజీపేట మండలం పుల్లేటికుర్రు గ్రామానికి చెందిన నక్కా శ్రీరామ్ (32), అయినవిల్లి మండలం నేదునూరుకుచెందిన నక్కా శ్రీనివాస్ మోటారు సైకిల్‌పై కాకినాడలో జరిగిన సమావేశానికి హాజరై తిరిగి వస్తున్నారు. బొండాయికోడు సమీపంలో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభాన్ని వారు ఢీకొనడంతో శ్రీరామ్ అక్కడికక్కడే మృతి చెందగా శ్రీనివాస్ గాయాలతో బయటపడ్డాడు. క్షతగాత్రుడిని అంబులెన్సులో ముమ్మిడివరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ముమ్మిడివరం ఎస్ఐ డి.సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. శ్రీరామ్ మృతితో పుల్లేటికుర్రు నక్కావారిపేటలో విషాదఛాయలు అలుముకున్నాయి. చేతికి అందివచ్చిన కుమారుడు మృతి చెందడంతో తండ్రి తాతారావు, తల్లి మేరీ, కుటుంబ సభ్యులు బోరున విలపించడం చూపరులను కంటతడి పెట్టించింది.

పవన్ రెండో విడత పర్యటన ఖరారు

9న పిఠాపురంలో జరిగే ఉగాది వేడుకల్లో పాల్గొననున్న జనసేనాని



పిఠాపురం, ఏప్రిల్ 5: జనసేన అధినేత పవన్‌కల్యాణ్ రెండో విడత పర్యటన ఖరారయింది. ఉగాది రోజున ఆయన పిఠాపురంలో ఉండనున్నారు. పిఠాపురం నియోజకవర్గంలో నాలుగురోజులు పర్యటించి ఈనెల 2వ తేదీ రాత్రి విజయవాడ వెళ్లిన పవన్‌కల్యాణ్‌కు తీవ్ర జ్వరం రావడంతో హైదరాబాద్‌కు వెళ్లిన సంగతి తెలిసిందే. మూడు రోజులు విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించడంతో ఆయన హైదరాబాద్‌కే పరిమితమయ్యారు. తాజాగా రాష్ట్ర వ్యాప్తంగా రెండో విడత ప్రచార షెడ్యూల్‌ను ఖరారు చేశారు. 7వ తేదీన అనకాపల్లి, 8వ తేదీన యలమంచిలిలో పర్యటించి అక్కడ బహిరంగ సభల్లో పాల్గొనను న్నారు. అనంతరం 9వ తేదీన పిఠాపురం నియోజకవర్గంలో జరిగే ఉగాది వేడుకల్లో పవన్ పాల్గొంటారు. 9వ తేదీ అనంతరం షెడ్యూల్‌ను విడుదల చేస్తామని జనసేన వర్గాలు తెలిపాయి. రెండో విడత పర్యటనలో భాగంగా పవన్ పిఠాపురం వచ్చి ఉగాది వేడుకల్లో పాల్గొన నుండటంతో జనసేన నేతలు ఏర్పాట్లు చేస్తున్నారు.

వైసీపీ సమావేశంలో పాల్గొన్న రేషన్ డీలరు సస్పెన్షన్

రాయవరం, ఏప్రిల్ 5: ఎన్నికల నియమావళికి విరుద్ధంగా వైసీపీ నిర్వహించిన సమావేశంలో పాల్గొన్న రేషన్ డీలరును తాత్కాలికంగా సస్పెండ్ చేస్తూ రామచంద్రపురం ఆర్డీవో సుధాసాగర్ గురువారం రాత్రి ఉత్తర్వులు ఇచ్చారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా రాయవరం మండలం మాచవరానికి చెందిన 17వ నెంబరు రేషన్ డీలర్ కత్తుల అప్పారావు గత నెల 30న గ్రామంలో వైసీపీ ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ విషయమై పలువురు ఆర్వోకు ఫిర్యాదు చేయడంతో అధికారులు విచారణ జరిపి నివేదికను ఉన్నతాధికారులకు అందజేశారు. వాటి ఆధారంగా డీలర్‌పై సస్పెన్షన్ విధించారు. ఆ రేషన్ దుకాణంలోని స్టాకును 14వ నెంబరు రేషన్ డీలర్‌కు ఎంఎస్‌వో ఆలీషా శుక్రవారం అప్పగించినట్టు తహసీల్దారు ఆర్వీ కృష్ణారావు తెలిపారు.

రూ.2.64 లక్షలు సీజ్


డబ్బును సీజ్ చేసిన అధికారులు

పి.గన్నవరం, ఏప్రిల్ 5: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నాగుల్లంకలో వాహనాల తనిఖీల్లో భాగంగా ఇద్దరు వ్యక్తుల నుంచి రూ.2.64 లక్షలు సీజ్ చేసినట్టు ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి ఎస్‌జేవీ రామమోహనరావు తెలిపారు. ఏపీ05ఎఫ్‌ఏ0444 కారులో మట్టపర్తి సోమశేఖర్‌కు చెందిన రూ.1.95 లక్షలు, ద్విచక్ర వాహనంలో కొంపెల్ల శ్రీరామ సుబ్రహ్మణ్యానికి చెందిన రూ.69 వేలు గుర్తించామన్నారు. వాటికి ఏ విధమైన ఆధారాలూ చూపకపోవడంతో సంబంధిత నగదును సీజ్ చేసి రెవెన్యూ అధికారుల పంచనామా అనంతరం తదుపరి చర్యల నిమిత్తం పోలీసులకు అప్పగించినట్టు రామమోహనరావు చెప్పారు.

రూ.1.38 లక్షలు సీజ్


తనిఖీలు నిర్వహిస్తున్న అధికారులు

సామర్లకోట, ఏప్రిల్ 5: సామర్లకోట ఏడీబీ రోడ్డులో రాక్ సిరామిక్ సమీపాన పెద్దాపురం నియోజకవర్గ ఎన్నికల ఫ్లయింగ్ స్క్వాడ్ అధికారి కెవీఆర్ గుప్త, ఇతర అధికారులు శుక్రవారం సాయంత్రం పలు వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో భాగంగా ఏడీబీ రోడ్డులో స్కూటర్ డిక్కీలో దాచి ఉంచిన ఎటువంటి బిల్లులు, ఆధారాలు లేని సుమారు రూ.1.38 లక్షల నగదును స్క్వాడ్ అధికారులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. పూర్తి నివేదికలను జిల్లా ఎన్నికల అధికారికి అందజేసి తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు అధికారులు తెలిపారు.

మండపేటలో రేషన్ బియ్యం స్వాధీనం

మండపేట, ఏప్రిల్ 5: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా మండపేటలో రూ.72 లక్షలు విలువ చేసే రేషన్ బియ్యాన్ని పట్టుకున్నారు. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం... మండపేట పట్టణంలోని సైదిల్‌పేటకు చెందిన పెరుమళ్ల రాంబాబు ఒక్కొక్కటీ 50 కిలోల చొప్పున 76 బస్తాలను అక్రమంగా నిల్వ చేశాడు. రెవెన్యూ అధికారులు, పోలీసులు దాడి చేసి రేషన్ బియ్యంగా నిర్ధారించి సీజ్ చేశారు. రేషన్ బియ్యం సంచులు సీలు విప్పకుండానే నేరుగా వ్యాపారి వద్ద లభ్యం కావడంతో అధికారులు అవాక్కయ్యారు. పట్టుబడ్డ బియ్యాన్ని స్థానిక సివిల్ సప్లయిస్ గోదాముకు తరలించారు. వ్యాపారిపై కేసు నమోదు చేసినట్టు డిప్యూటీ తహసీల్దారు అలీషా తెలిపారు.


అధికారులు స్వాధీనం చేసుకున్న బియ్యం

రాజమండ్రి రైల్వేస్టేషన్‌లో క్యూఆర్ కోడ్



రాజమహేంద్రవరం, ఏప్రిల్ 5(ఆంధ్రజ్యోతి): రాజమండ్రి రైల్వే స్టేషన్‌లోని సాధారణ టికెట్ల(అన్ రిజర్వుడు)ను క్యూఆర్ కోడ్ ద్వారా డబ్బులు చెల్లించి తీసుకోవచ్చు. ఈ మేరకు సాధారణ టికెట్ కౌంటర్ల వద్ద క్యూఆర్ కోడ్ సదుపాయాన్ని విజయవాడ రైల్వే డివిజన్‌లోని విజయవాడ, ఏలూరు, తెనాలి, రాజమండ్రి రైల్వే స్టేషన్లలో అందుబాటులోకి తెచ్చారు. టికెట్లు తీసుకునే సమయంలో చిల్లర సమస్యను అధిగమించడంతో పాటు నగదు లావాదేవీలను తగ్గించడంలో భాగంగా డిజిటల్ సౌకర్యాలను మెరుగు పరుస్తున్నామని సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ వావిలపల్లి రాంబాబు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

ఏం చేశారని ఓట్లు అడగడానికి వచ్చారు..?

ముమ్మిడివరం వైసీపీ అభ్యర్థి పొన్నాడను నిలదీసిన మహిళలు

తాళ్లరేవు, ఏప్రిల్ 5: ముమ్మిడివరం వైసీపీ ఎమ్మెల్యే పొన్నాడ వెంకటసతీష్‌కుమార్ తన సామాజికవర్గానికి తప్ప ఇతర వర్గాలకు ఏం చేశారని రాఘవేంద్రపురం మహిళలు ఎమ్మెల్యేను నిలదీశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం పటవల పంచాయతీ రాఘవేంద్రపురం గ్రామంలో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ ఎమ్మెల్యే వస్తున్నారని డ్రైనేజీలకు బ్లీచింగ్ కొట్టారని, పురుగులతో కుళాయినీరు సరఫరా అవుతుందని తాగలేకపోతున్నామన్నారు. ఓఎన్‌జీసీ డబ్బులు మత్స్యకారులకే ఇస్తున్నారు తప్ప ఇతరులకు ఇవ్వడం లేదని తమ ఓట్లు మాత్రం కావాలని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మహిళలు సమస్యలను ప్రస్తావిస్తుంటే స్థానికేతర కార్యకర్తలు ఎదురుదాడికి దిగి అక్కడ నుంచి జారుకున్నారు.


పొన్నాడను ప్రశ్నిస్తున్న మహిళలు

నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష


విరాళం అందిస్తున్న దాతలు

అన్నవరం, ఏప్రిల్ 5: అన్నవరం దేవస్థానంలో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న సత్యదేవా నిత్యాన్నదాన పథకానికి శుక్రవారం భీమవరానికి చెందిన ఎస్.కె.జీ కృష్ణంరాజు రూ.1,11,116 విరాళంగా సమర్పించారు. ఈ మొత్తాన్ని దాత ఏపీఆర్వో గణపతికి అందచేయగా దాతను ఆయన అభినందించి స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించి ప్రసాదాలు అందజేశారు.

ప్రేమజంట ఆత్మహత్య

ఇంట్లో అంగీకరించరనే భయంతో గడ్డిమందు తాగిన వైనం

అపస్మారక స్థితిలో రోడ్డుపక్కన పడి ఉన్న యువకుడు, బాలిక

ఆస్పత్రికి తరలింపు.. చికిత్స పొందుతూ ఇద్దరూ మృతి

అనకాపల్లి జిల్లా నర్సీపట్నంలో ఘటన..


అశోక్

ఏలేశ్వరం/నర్సీపట్నం, ఏప్రిల్ 5: కాకినాడ జిల్లా ఏలేశ్వరం ప్రాంతానికి చెందిన ప్రేమజంట (బాలిక, యువకుడు) శుక్రవారం ఆత్మహత్య చేసుకున్నారు. ఇందుకు సంబంధించి అనకాపల్లి జిల్లా నర్సీపట్నం రూరల్ పోలీసులు, ఏలేశ్వరం వాసులు అందించిన వివరాల ప్రకారం.. ఏలేశ్వరం పట్టణంలోని పెద్దవీధికి చెందిన తాండ్రాజు అశోక్ (25), ఏలేశ్వరం మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలిక (17) ప్రేమించుకుంటున్నారు. కాగా పెద్దలు తమ ప్రేమను అంగీకరించరనే భయంతో నాలుగురోజుల క్రితం ఇంటినుంచి వెళ్లిపోయారు. అప్పటినుంచి వీరు ఫోన్లు అందుబాటులో లేవు. గురువారం అర్ధరాత్రి సమయంలో బాలిక ఫోన్ ఆన్ చేయగా ఇంటినుంచి కుటుంబసభ్యులు ఫోన్ చేశారు. దీంతో ఏం జరుగుతుందోననే ఆందోళనతో.. తమను విడదీస్తారేమోనన్న భయంతో వారిద్దరూ శుక్రవారం తెల్లవారుజామున గడ్డిమందు తాగారు. నర్సీపట్నం మండలం కృష్ణాపురం సమీపంలో రోడ్డు పక్కన అపస్మారక స్థితిలో పడి ఉన్నారు. వీరిని బీట్ కానిస్టేబుల్ గమనించి హుటాహుటిన నర్సీపట్నం ఏరియా ఆస్పత్రికి తరలించారు. యువకుడు చేతిపై రాసుకున్న ఫోన్ నెంబర్ ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. స్థానిక ఏరియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఇద్దరి ఆరోగ్య పరిస్థితి విషమించడంతో కుటుంబసభ్యులు అశోక్‌ను కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. బాలికను కాకినాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. కాగా మార్గమధ్యంలోనే ఆమె మృతిచెందింది. కాకినాడ జీజీహెచ్‌లో చికిత్స పొందుతూ యువకుడు మృతిచెందినట్టు నర్సీపట్నం రూరల్ పోలీసులకు సమాచారం అందింది.

డిజిటల్ అసిస్టెంట్‌కు రిమాండ్

కత్తులతో మహిళను బెదిరించి మెడలో బంగారు గొలుసు అపహరణ

తొండంగి,ఏప్రిల్ 5: కాకినాడ జిల్లా తొండంగి మండలం ఏవీ నగరం గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న శీలం అజయ్ కుమార్ అనే వ్యక్తి తొండంగి మండలం బుచ్చియ్యపేట గ్రామానికి చెందిన అంబుజాలపు దేవి అనే మహిళ ను కత్తుల తో బెదిరించి మెడలో బంగారు గొలుసును దొంగిలించిన కేసులో అరెస్ట్ చేసి శుక్రవారం కోర్టులో హాజరుపరచగా 15 రోజుల రిమాండ్ విధించినట్లు తొండంగి పోలీసులు తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యు. కొత్తపల్లి మండలం శీలంవారిపాకలు గ్రామానికి చెందిన శీలం అజయ్ కుమార్ అనే వ్యక్తి ఏవీ నగరం గ్రామంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్నాడు. బెట్టింగ్ వంటి చెడు వ్యసనాలకు బానిసై సుమారు 15 లక్షల రూపాయలు అప్పు చేయడంతో పాటు సచివాలయ డైలీ సర్వీసు మొత్తం 45 వేల రూపాయలు వాడుకున్నాడు. వీటిని తీర్చడానికి దొంగతనాలకు పాల్పడ్డానికి సిద్ధమయ్యాడని పోలీసులు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో ఏర్పాటైన ఎఫ్ఎస్టీ బృందంలో సభ్యునిగా ఉంటూ దీనిని ఆసరాగా తీసుకుని ఓటు వివరాల కోసం వచ్చానని చెప్పి పగటిపూట ఒంటరిగా ఉండే మహిళల వివరాలు తెలుసుకుని అజయ్‌కుమార్ నేరానికి పాల్పడ్డారన్నారు. ఈ నెల రెండో తేదీన సుమారు ఒంటిగంట ప్రాంతంలో బుచ్చియ్యపేట గ్రామానికి చెందిన అంబుజాలపు దేవి అనే మహిళ మెడపై కత్తులు పెట్టి బెదిరించి మెడలో మూడు తులాల మంగళ సూత్రాలను దోచుకు వెళ్లాడన్నారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేసి నిందితుడిని అరెస్ట్ చేసామన్నారు. అతని నుంచి బెదిరించడానికి ఉపయోగించిన కత్తులు, దోచుకు వెళ్లిన మూడు తులాల మంగళ సూత్రాల తాడు, నేరానికి ఉపయోగించిన మోటార్ సైకిల్‌ను స్వాధీన పర్చుకున్నామన్నారు. నిందితుడిని కోర్టులో హాజరుపరచగా రిమాండ్ విధించారన్నారు.

తెలంగాణ సీఎస్ పూజలు


స్వామివారి చిత్రపటం అందిస్తున్న అధికారులు

అన్నవరం, ఏప్రిల్ 5: రత్నగిరివాసుడైన సత్యదేవుడి సన్నిధిలో శుక్రవారం తెలంగాణ చీఫ్ సెక్రటరీ శాంతకుమారి స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆమెకు ఆలయ పీఆర్వో కృష్ణారావు ఆలయ మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు వేదాశీర్వచనాలు అందించగా పీఆర్వో స్వామివారి చిత్రపటం, ప్రసాదాలు అందజేశారు.

శిశుగృహలో 56 రోజుల బాలుడి మృతి

కార్పొరేషన్(కాకినాడ), ఏప్రిల్ 5: కాకినాడ శిశు గృహలో 56 రోజుల వయస్సు ఉన్న మగబిడ్డ మృతిచెందిన సంఘటన కలకలం రేపింది. బుధవారం అర్ధరాత్రి చిన్నారి తీవ్ర ఆయాసంతో శ్వాస తీసుకోవడానికి ఇబ్బంది పడడంతో వెంటనే శిశుగృహ సిబ్బంది కాకినాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. వైద్యులు చిన్నారిని పరీక్షించి అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. శిశుగృహ నిబంధనల ప్రకారం చిన్నారికి పోస్టుమార్టం నిర్వహించారు. ఈ సంఘటనపై జిల్లా కలెక్టర్ పూర్తిస్థాయిలో ఆరా తీశారు. శిశుగృహలో ఆశ్రయం పొందుతున్న మిగిలిన నలుగురు మగపిల్లలు, ముగ్గురు ఆడపిల్లలకు శుక్రవారం కలెక్టర్ ఆదేశాల మేరకు వైద్య పరీక్షలు నిర్వహించారు. విచారణ పూర్తయిన తర్వాత తగిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు. గుంటూరుకు చెందిన తల్లిదండ్రులు తమ రెండు నెలల మగశిశువును కాకినాడ జిల్లా కిర్లంపూడికి చెందిన భార్యాభర్తలకు అనధికారికంగా దత్తత ఇచ్చారు. ఈ మేరకు వారి నుంచి రూ.లక్ష తీసుకున్నట్లు సమాచారం. శిశువు దత్తత విషయంలో ఇరు కుటుంబాల మధ్య గొడవలు జరుగుతున్న నేపథ్యంలో దత్తత ఇచ్చిన తల్లిదండ్రులు గుంటూరు అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో కాకినాడ జిల్లా ఐసీడీఎస్ అధికారులు పోలీసుల సమక్షంలో మార్చి 15న కిర్లంపూడిలో బిడ్డను స్వాధీనం చేసుకున్నారు. కాకినాడలోని శిశుగృహకు తరలించి అక్కడే ఆశ్రయం కల్పించారు. అప్పటినుంచి శిశుగృహలో ఉన్న ఆ శిశువు బుధవారం మృతి చెందిన విషయం ఆలస్యంగా వెలుగుచూసింది.

వలకు చిక్కిన టేకులు


మత్స్యకారుల వలకు చిక్కిన టేకులు

అంతర్వేది, ఏప్రిల్ 5: సఖినేటిపల్లి మండలం అంతర్వేది మినీ ఫిషింగ్ హార్బరులో శుక్రవారం మత్స్యకారులకు రెండు పంతాల టేకులు చేపలు చిక్కాయి. రేవులో జరిగిన వేలంలో వాటిని రూ.15 వేలకు కొనుగోలు చేశారు. టేకులు ధర తక్కువ అయినప్పటికీ తినేందుకు రుచిగా ఉంటాయని కొనుగోలుదారులు చెప్పారు.

ఎండ తీవ్రతకు బయటకు వస్తున్న సర్పాలు

ఇందుపల్లిలో ఇంటిలోకి చొరబడ్డ గోధుమతాచును పట్టుకున్న స్నేక్ క్యాచర్


పామును పట్టుకుంటున్న స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మ

అమలాపురం రూరల్, ఏప్రిల్ 5: వేసవి ఉష్ణోగ్రతలు రోజురోజుకూ పెరుగుతుండడంతో విషసర్పాలు నివాస ప్రాంతాల్లోకి చొరబడుతున్నాయని స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మ తెలిపారు. ఉష్ణ తాపం తట్టుకోలేక పొలాల్లో ఉండే పాములు ఇళ్లల్లోకి చేరుతున్నాయన్నారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా అమలాపురం రూరల్ ఇందుపల్లిలోని పెదమల్లు లింగేశ్వరరావు ఇంట్లోకి శుక్రవారం చొరబడిన గోధుమ తాచును గణేష్‌వర్మ పట్టుకున్నాడు. పర్యావరణానికి మేలుచేసే సర్పాలను చంపవద్దని ఆయన కోరారు. సర్పాలు కనిపించిన వెంటనే తనకు ఫోన్ చేస్తే వచ్చి వాటిని బంధించి నిర్జన ప్రదేశంలో విడిచి పెడతానని చెప్పారు. వివరాలకు 9949956232 నెంబరును సంప్రదించాలన్నారు.

వివాహేతర సంబంధం అనుమానంతో వ్యక్తిపై కత్తితో దాడి

గొల్లప్రోలు రూరల్, ఏప్రిల్ 5: వివాహేతర సంబంధం అనుమానంతో చినజగ్గంపేటకు చెందిన సారిపల్లి అప్పలరాజుపై అదే గ్రామానికి చెందిన గుళ్ల ఏసుబాబు శుక్రవారం రాత్రి కత్తితో దాడి చేశాడు. దీంతో అతడికి తీవ్ర గాయాలయ్యాయి. తన భార్యను వేధిస్తున్నట్లు 6నెలల క్రితం గొల్లప్రోలు పోలీస్ స్టేషన్‌లో అప్పలరాజుపై ఏసుబాబు ఫిర్యాదు చేయగా విచారణలో రుజువు కాకపోవడంతో కేసు నమోదు చేయలేదు. అప్పటినుంచి ఏసుబాబు కక్షగట్టినట్లు చెబుతున్నారు. శుక్రవారం రాత్రి అప్పలరాజు అతడి స్నేహితుడు సారిపల్లి శ్రీను కుప్ప నూరుపు కూలికి వెళ్లి బరకాలు అప్పజెప్పడానికి మోటార్‌సైకిల్‌పై వెళ్తుండగా వెనకనుంచి గుల్ల ఏసుబాబు కత్తి పట్టుకుని వెంబడించి రెండు చోట్ల గాయపరిచాడు. సారిపల్లి శీను అడ్డగించి కత్తి లాక్కోబోతుండగా కత్తిని కింద పడేసి ఏసుబాబు పరారయ్యాడు. అప్పలరాజును సీఐ శ్రీనివాస్ ఆస్పత్రికి తీసుకువెళ్లారు. వివాహేతర సంబంధం ఉందన్న అనుమానమే ఈ సంఘటనకు కారణంగా చెబుతున్నారు.


టీడీపీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానిస్తున్న ఆనందరావు

'చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యం'

అమలాపురం రూరల్, ఏప్రిల్ 5: పేరూరు బీఆర్కే ఫంక్షన్ హాలులో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి పెచ్చెట్టి చంద్రమౌళి అధ్యక్షతన శుక్రవారం రాత్రి జరిగిన సమావేశానికి అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, ఎమ్మెల్యే అభ్యర్థులు అయితాబత్తుల ఆనందరావు, వాసంశెట్టి సుభాష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన శెట్టిబలిజ యువకులతో పాటు ఇతర సామాజికవర్గాలకు చెందినవారు 250 మంది టీడీపీలో చేరగా వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానించారు. రాష్ట్రాభివృద్ధికి పాటుపడే చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పనిచేస్తామని పలువురు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి అల్లాడ స్వామినాయుడు, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పెచ్చెట్టి విజయలక్ష్మి, మాజీ ఎంపీపీ బొర్రా ఈశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు మంథా ఫణికుమార్, నాయకులు చిక్కాల గణేష్, గంధం పల్లంరాజు, దొంగ శ్రీను తదితరులు పాల్గొన్నారు.


కుందూరులో టీడీపీలో చేరిన వారితో సుభాష్

కుందూరులో టీడీపీలో చేరికలు

కె.గంగవరం, ఏప్రిల్ 5: మండలంలోని కుందూరులో వైసీపీ నాయకుడు పామర్తి బాబి తన అనుచరులతో రామచంద్రపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో శుక్రవారం టీడీపీలో చేరారు. పార్టీలో కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, టీడీపీ సీనియర్ నాయకుడు రేవు శ్రీను, జగతా రమణ, మేడిశెట్టి రవికుమార్, గన్ని శ్రీను తదితరులు పాల్గొన్నారు. పేకేరులో టీడీపీ సీనియర్ నాయకుడు వెలిచేటి శ్యామలరావు ఆత్మీయ సమావేశం నిర్వహించారు. టీడీపీ అభ్యర్థి సుభాష్ మాట్లాడుతూ చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు రవ్వా భూషణం, నిమ్మకాయల రాంబాబు, చొల్లంగి ఎదుర్లయ్య, చోడి శివకేశవరావు, కడలి నారాయణరావు తదితరులు పాల్గొన్నారు.



పడమటిపాలెంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న రాజోలు అసెంబ్లీ కూటమి అభ్యర్థి వరప్రసాద్

'రాబోయేది కూటమి ప్రభుత్వమే'

మలికిపురం, ఏప్రిల్ 5: మండలంలోని పడమటిపాలెం, కేశనపల్లి, కత్తిమండ గ్రామాల్లో రాజోలు అసెంబ్లీ కూటమి అభ్యర్థి దేవ వరప్రసాద్ దేవ వరప్రసాద్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని వర్గాల ప్రజలు జగన్ పాలనతో విసుగెత్తి కూటమి ప్రభుత్వం కోసం ఎదురు చూస్తున్నారన్నారు. అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి హరీష్‌మాధుర్ సహకారంతో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తానన్నారు. బాబూ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కేశనపల్లిలో సభలో ప్రసంగించిన అనంతరం ఆ గ్రామ సర్పంచ్ యెనుముల నాగుతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రాజోలు నియోజకవర్గ టీడీపీ-జనసేన సమన్వయకర్త గుండుబోగుల పెదకాపు, టీడీపీ మలికిపురం మండల శాఖ అధ్యక్షుడు అడబాల యుగంధర్, ఆకుల చిన వెంకన్నాయుడు, అడబాల సాయిబాబు, రావి ధర్మరాజు, రాపాక ఆనందరావు, దిరిశాల బాలాజీ, శెట్టిం శ్రీనివాస్, అడ్డాల కాశి, మంగెన భూదేవి, మోకా పార్వతి, బందెల పద్మ, దార్ల లక్ష్మీకుమారి, జక్కంపూడి శ్రీదేవి, చెల్లుబోయిన హెలీన, కె.బేబీకుమారి, అడబాల నగేష్, యెనుముల బాబ్జీ, అడబాల రాజబాబు, వెంకటేశ్వరరావు, అంజి, గుండాబత్తుల తాతాజీ, గుబ్బల రవికిరణ్, అడబాల నాని, అడబాల రాంబాబు, అడబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


టీడీపీ-జనసేన-బీజేపీ ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న ముమ్మిడివరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు

'జగన్ అవగాహనారాహిత్య పాలనతో రాష్ట్రం అథోగతిపాలు'

ముమ్మిడివరం, ఏప్రిల్ 5: ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవగాహనారాహిత్య పాలనతో రాష్ట్రాన్ని అథోగతిపాల్జేశారని ముమ్మిడివరం అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి దాట్ల బుచ్చిబాబు పేర్కొన్నారు. మండలం సీహెచ్ గున్నేపల్లిలో శుక్రవారం బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ గొలకోటి వెంకటరెడ్డి అధ్యక్షతన శుక్రవారం జరిగిన టీడీపీ-జనసేన-బీజేపీ ఆత్మీయ సమావేశంలో బుచ్చిబాబు మాట్లాడారు. సంక్షేమం ముసుగులో జగన్ రూ.10లక్షల కోట్లు అప్పులు తెచ్చి రాష్ట్రాన్ని అథోగతిపాలు చేశారన్నారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మానేపల్లి అయ్యాజీ వేమా, బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, అనకాపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జి కర్రి చిట్టిబాబులతో పాటు పలువురు వక్తలు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు రాష్ట్ర వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే చెల్లి వివేకానంద, టేకుమూడి లక్ష్మణరావు, తాడి నరసింహారావు, ముత్యాల జయలక్ష్మి, రంబాల రమేష్, దూడల స్వామి, మోకా బాల ప్రసాద్, గుద్దటి జమ్మి, దూళిపూడి బాబి, మందాల గంగ సూర్యనారాయణ, యిళ్ల సత్యనారాయణ, గొలకోటి దొరబాబు, బాబీశర్మ, బోనం కృష్ణ, చెల్లి అశోక్, చిక్కాల అంజిబాబు, అర్థాని శ్రీనివాసరావు, దొమ్మేటి రమణకుమార్, గ్రంధి నానాజీ, దంతులూరి సాయిరాజు, కొడవర్తి వెంకటరత్నశర్మ, నాలుగు మండలాలకు చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

సినిమా గైడ్

అమలాపురం

వెంకటరామ	: బహుముఖం
వెంకటరమణ	: భరతనాట్యం
శ్రీలలిత	: గో ఎట్ లైఫ్
శేఖర్ స్ర్కీన్-1	: మంజుమ్మల్‌బాయ్స్
శేఖర్ స్ర్కీన్-2	: ఓంబీమ్‌బుష్
రమా	: డీజేటిల్లు స్క్వేర్
గణపతి	: భీమా
వెంకటపద్మావతిస్ర్కీన్-1	: ఫ్యామిలీ స్టార్
వెంకటపద్మావతి స్ర్కీన్-2	: గాడ్జిల్లా అండ్‌కాంగ్

వాడపల్లి వెంకన్న ఒక్కరోజు ఆదాయం రూ.2.91 లక్షలు

ఆత్రేయపురం, ఏప్రిల్ 5: కోనసీమ తిరుమల వాడపల్లి శ్రీవేంకటేశ్వర స్వామిని శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు దర్శించుకున్నారు. వివిధ సేవల ద్వారా ఒక్కరోజు ఆదాయం రూ.2,91,427 లభించినట్టు ఈవో భూపతిరాజు కిషోర్‌కుమార్ తెలిపారు.



మండపేటలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు, అంబాజీపేట మండలం పసుపల్లిలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ

భావితరాలకు స్ఫూర్తి ప్రదాత జగ్జీవన్‌రామ్

మండపేట, ఏప్రిల్ 5: మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ భావితరాలకు స్ఫూర్తి ప్రదాత అని ఎమ్మెల్యే వేగుళ్ల జోగేశ్వరరావు అన్నారు. నిమ్నజాతుల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు మరువలేనివన్నారు. జగ్జీవన్‌రామ్ జయంతి సందర్భంగా టీడీపీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మండపేట 7వ వార్డులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కోనసీమ జిల్లా రైస్ మిల్లర్స్ సంఘ అధ్యక్షుడు వేగుళ్ల పట్టాభిరామయ్య, వైసీపీ పట్టణ శాఖ అధ్య క్షుడు బాపిరాజు, రవి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

అంబాజీపేట: బాబూ జగ్జీవన్‌రామ్ సేవలు చిరస్మరణీయమని అమలాపురం లోక్‌సభ కూటమి అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం అసెంబ్లీ కూటమి అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ అన్నారు. పసుపల్లిలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబాజీపేట బస్టాండ్, కె.పెదపూడి గ్రామాల్లో జరిగిన కార్యక్రమాల్లో ఉందుర్తి నాగబాబు, పెదపూడి శ్రీనివాసరావు, నాగాబత్తుల వెంకటసుబ్బారావు, ముత్తాబత్తుల ప్రశాంత్, నేదునూరి పెద్దిరాజు పాల్గొన్నారు.

కొత్తపేట: స్థానిక కాపు కల్యాణ మండపంలో మాదిగ సామాజిక వర్గీయులతో కలిసి జగ్జీవన్‌రామ్ విగ్రహానికి కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు పూలమాల వేసి నివాళులర్పించారు. టీడీపీ కార్యాలయం వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆ పార్టీ శ్రేణులు పూలమాలలు వేశాయి. కంఠంశెట్టి శ్రీను, ముత్యాల బాబ్జీ, బూసి భాస్కరరావు, బీర ఇసాక్, అద్దంకి చంటిబాబు, పెనుమాల్ల అన్నవరం, వాసంశెట్టి సత్యనారాయణ, పాలంగి ఆశీర్వాదం, దేవపాటి వెంకటేశ్వరరావు, చిక్కం హనుమంతు, బూసి విష్ణుమూర్తి, కాశీ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని ఆత్రేయపురం, మెర్లపాలెం, లొల్ల, అంకంపాలెం, రాజవరం గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రాజోలు: స్థానిక అంబేడ్కర్ కమ్యూనిటీ భవనంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ కన్వీనర్ తెన్నేటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నాయకుడు చుట్టుగుళ్ల సత్యనారాయణ అధ్యక్షతన జగ్జీవన్‌రామ్ జయంతి జరిపారు. ముఖ్య అతిథిగా హాజరైన దళిత చైతన్య వేదిక సమన్వయకర్త బత్తుల జనార్దనరావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రాజోలు బీసీ హాస్టల్‌లో జరిగిన వేడుకలో విశ్వహిందూ పరిషత్ కోనసీమ జిల్లా అధ్యక్షుడు అక్కిరెడ్డి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి రాజోలు చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు కాసు శ్రీనివాస్ పూలమాల వేశారు. చిలకపాటి శ్రీధర్, దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకుడు బత్తుల మురళీకృష్ణ, బుడితి గోపాలకృష్ణ, కాసు శ్రీనివాసరంగనాయకమూర్తి, రాజా నాగరత్నకుమార్, గుబ్బల రాంబాబు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మామిడికుదురు: మండలంలోని మామిడికుదురు, పాశర్లపూడి, ఈదరాడ గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ జయంతి నిర్వహించారు. పాశర్లపూడి సిర్రావారి మెరకలో జగ్జీవన్‌రామ్ విగ్రహాన్ని మాజీ ఎంపీటీసీ చుట్టుగుళ్ల కిశోర్, మాజీ సర్పంచ్ కొనుకు నాగరాజు ఆవిష్కరించారు. మామిడికుదురులో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

రామచంద్రపురం (ద్రాక్షారామ): ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో సుధాసాగర్ జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. డీఎల్డీవో శాంతి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఆర్టీసీ కాంప్లెక్సు వద్ద జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి ఆకుమర్తి చిన్నమాదిగ, చుట్టుగుళ్ల యేసయ్య పూలమాలలు వేసి నివాళులర్పించారు. అధిక సంఖ్యలో ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ముమ్మిడివరం: పలు రాజకీయ పార్టీల నాయకులు, వివిధ సంఘాల ప్రతినిధులు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమగ్ర శిక్షా అదనపు ప్రాజెక్టు కో-ఆర్డినేటర్, డిప్యూటీ కలెక్టర్ ఎ.మధుసూదనరావు జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాల వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్‌రామ్ సాధించిన విజయాలు భావితరాలకు స్ఫూర్తిదాయకమన్నారు. అనేక సంస్కరణలను తీసుకురావడంలో కేంద్ర మంత్రిగా ఆయన కీలక పాత్ర పోషించారన్నారు. సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

ఉప్పలగుప్తం: మండలంలోని నంగవరం, ఉప్పలగుప్తం గ్రామాల్లో జగ్జీవన్‌రామ్ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు అరిగెల నానాజీ, ఎమ్మార్పీఎస్ మండల శాఖ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు, రవణం మధు, చిక్కం కాసు, పలివెల రాంబాబు, మధుర ప్రతాప్, వంగలపూడి నరసింహమూర్తి, బుడితి రాజేంద్రప్రసాద్, దిగుమర్తి ప్రసాద్, ఉందుర్తి సంజీవ్, వంగలపూడి శ్రీను, వేపాటి సురేష్, లక్కవరపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కపిలేశ్వరపురం: కపిలేశ్వరపురంలో మాదిగ సేవా సంఘం పెద్దలు, దళిత నాయకులు, అధిక సంఖ్యలో పాల్గొని జగజ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. మల్లిపూడి శివకుమార్, తాతపూడి రాజేష్‌శర్మ, పలివెల వెంకట్రావు, కొమ్ము సతీష్, ముమ్మిడివరపు పెద్ద సత్యం, పలివెల మధు, వేమగిరి శ్రీను, లంక పవన్‌తేజ, కొల్లి నాగేశ్వరరావు, బుంగ దావీదు, పువ్వల సుబ్బారావు, దళిత మహిళలు పాల్గొన్నారు.



కొత్తపేటలో జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేస్తున్న మాజీ ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, ముమ్మిడివరంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న డిప్యూటీ కలెక్టర్ మధుసూదనరావు

ఇంటింటికీ టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి అభ్యర్థుల ప్రచారం

అల్లవరం, ఏప్రిల్ 5: టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు దెందుకూరి సత్తిబాబురాజు ఆధ్వర్యంలో అమలాపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి అయితాబత్తుల ఆనందరావు ఓడలరేవు, బెండమూర్లంక గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పలుచోట్ల మహిళలు హారతులు ఇచ్చారు. బీజేపీ జిల్లా అధ్యక్షుడు యాళ్ల దొరబాబు, టీడీపీ రాష్ట్ర నాయకుడు మెట్ల రమణబాబు, యాళ్ల బ్రహ్మానందం, కొల్లు విష్ణుమూర్తి, గిడుగు భాస్కరరావు, యాళ్ల ఈశ్వరరావు, లింగోలు పండు, ఆకుల బుజ్జి, పిండి రాజా, యాళ్ల కాసుబాబు, దాట్ల గోపీరాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: మండలంలోని పేరవరంలో కొత్తపేట అసెంబ్లీ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి సూపర్-6 పథకాలను వివరించారు. టీడీపీ మండల శాఖ అధ్యక్షుడు ముదునూరి వెంకట్రాజు, మాజీ ఎంపీపీ వాకలపూడి వెంకటకృష్ణారావు, క్లస్టర్ ఇన్‌చార్జి ముళ్ళపూడి భాస్కరరావు, పాలంగి రవిచంద్ర, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

అంబాజీపేట: సార్వత్రిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అమలాపురం లోక్‌సభ అభ్యర్థి గంటి హరీష్‌మాధుర్, పి.గన్నవరం అసెంబ్లీ అభ్యర్థి గిడ్డి సత్యనారాయణ కోరారు. మంగళవారం వారు పసుపల్లిలో భారీ ర్యాలీగా ప్రచారం నిర్వహించారు. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డొక్కా నాథ్‌బాబు, నియోజకవర్గ సహ కన్వీనర్ నామన రాంబాబు, జనసేన జిల్లా ఉపాధ్యక్షుడు శిరిగినీడి వెంకటేశ్వరరావు, కూటమి పార్టీల నేతలు పాల్గొన్నారు.

ఎస్టీయూ ఉద్యమ పితామహుడు విజయరామరాజు వర్ధంతి

అమలాపురం టౌన్, ఏప్రిల్ 5: అమలాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఎస్టీయూ ఉద్యమ పితామహుడు, మాజీ ఎమ్మెల్సీ వీణా విజయరామరాజు వర్ధంతిని ఎస్టీయూ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. విజయరామరాజుతో పాటుమాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి జిల్లా శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుపోతంశెట్టి దొరబాబు, సరిదే సత్యపల్లంరాజు, ఆర్థిక కార్యదర్శి ఎస్.సత్యనారాయణ, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు నాగిరెడ్డి శివప్రసాద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పదో తరగతి జవాబు పత్రాల మూల్యాంకనంలో ఉన్న 1,400 మంది ఉపాధ్యాయ మిత్రులకు పుచ్చకాయ ముక్కలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నాయకులు చొప్పల రాంబాబు, వాసంశెట్టి వెంకటేశ్వరరావు, ఎస్.రాజరాజేశ్వరి, నల్లా రామకృష్ణ, వి.రత్నకుమారి, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో వైశ్యులకు ఏం చేశారో చెప్పాలి

టీడీపీ, బీజేపీ వైశ్య నేతల డిమాండ్

మండపేట, ఏప్రిల్ 5: టీడీపీ జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుపై వైసీపీకి చెందిన ఏపీ ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్ చేసిన ఆరోపణలను టీడీపీ వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి కేశవరపు శ్రీనివాస్, మండపేట నియోజకవర్గ అధ్యక్షుడు వాకచర్ల వీవీ గుప్తా, బీజేపీ నాయకుడు మద్దుల సుబ్బారావు, కాళ్లకూరి శ్రీనివాస్ ఖండించారు. టీడీపీ పట్టణ శాఖ కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ వైసీపీ పాలనలో వైశ్యులకు ఏం చేశారో చెప్పాలన్నారు. జగన్ పాలనలో వ్యాపారులు ఎన్నో ఇబ్బందులపాలయ్యారన్నారు. వైశ్యులకు రక్షణ లేకుండా పోయిందని, రాష్ట్రంలో 37 చోట్ల వైశ్యులపై దాడులు జరిగినా చర్యలు తీసుకోలేదన్నారు.



పంట కాల్వలోకి దూసుకెళ్లిన కారు

ఆత్రేయపురం, ఏప్రిల్ 5: మండలంలోని ఉచ్చిలి పంపింగ్ స్కీమ్ సమీపంలో ఒక కారు ప్రమాదవశాత్తు అదుపు తప్పి శుక్రవారం సాయంత్రం పంట కాలువలోకి దూసుకెళ్లింది. తాడేపల్లిగూడెం నుంచి ఉచ్చిలి శుభ కార్యానికి కిరాయికి వెళ్తుండగా ఈ ఘటన జరిగింది. కారులో ఒక్కడే వున్న డ్రైవర్ చాకచక్యంగా బయటపడ్డాడు. ఎస్ఐ శ్రీనివాస్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు.

లారీ ఢీకొని గుర్తు తెలియని వ్యక్తికి గాయాలు



మండపేట, ఏప్రిల్ 5: మండలంలోని ఏడిదలో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తి గాయపడ్డాడు. ఏడిద సెంటర్లో ఒక వ్యక్తిని లారీ ఢీకొనడంతో అతడి చేయి నుజ్జునుజ్జయ్యింది. ఈ ఘటనను చూసిన స్థానికులు హుటాహుటిన 108 అంబులెన్సుకు ఫోను చేసి రప్పించారు. అందులో మండపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. ఆచూకీ కోసం తమను సంప్రదించాలని వైద్యులు కోరారు.


మామిడికుదురులో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు

మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు

మామిడికుదురు, ఏప్రిల్ 5: రంజాన్ నెలలో అత్యంత ప్రాధాన్యత కలిగిన చివరి శుక్రవారం ప్రార్థనలు ముస్లింలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత ప్రబోధకుడు షబ్బర్ అలీజైదీ, తారిక్ అన్వర్ రజ్వీ చివరి శుక్రవారం ప్రాశస్త్యాన్ని భక్తులకు వివరించారు.

ద్రాక్షారామ: స్థానిక మసీదులో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు జరిపారు. ఇఫ్తార్, సహరీ ఇచ్చిన వారి గురించి దువా చేశారు. శాంతి, సౌభాగ్యాలకు రంజాన్ మాసం దోహదపడుతుందని మౌలానా మీర్జా అస్కరీ హుస్సేన్ అన్నారు.

అల్లవరం: స్థానిక మదీనా మసీదులో ఇమామ్ అబ్దుస్ సమద్ జుమ్మాయే ఆల్విదా ప్రార్థనలు చేశారు. షేక్ రహ్మాన్, మస్తాన్, వలీ, తాజుద్దీన్, ఖాదర్ షరీఫ్, నౌషాద్, ముస్లిం యువకులు పాల్గొన్నారు.


అల్లవరం మదీనా మసీదులో...

చంద్రబాబు వ్యాఖ్యలను వక్రీకరించి వైసీపీ రాజకీయాలు చేస్తోంది: బండారు

రావులపాలెం, ఏప్రిల్ 5: రావులపాలెంలో నిర్వహించిన ప్రజాగళం బహిరంగ ఎన్నికల సభలో టీడీపీ అధినేత చంద్రబాబు అన్న మాటలను వక్రీకరించి వైసీపీ రాజకీయం చేస్తోందని కొత్తపేట అసెంబ్లీ నియోజకవర్గ కూటమి అభ్యర్థి బండారు సత్యానందరావు అన్నారు. శుక్రవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని కులాల వారు కిరాణా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని, ఆ మాటలను ఆర్యవైశ్యులకు ఆపాదించి కులాల మధ్య చిచ్చుపెట్టేందుకు వైసీపీ చూస్తోందన్నారు. గంజాయి విచ్చలవిడిగా దొరుకుతోందన్న వ్యాఖ్యలకు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి స్పందించలేదంటే ఆయన మద్దతు ఉన్నట్టేనా అని ప్రశ్నించారు. సమావేశంలో నాయకులు కేవీ సత్యనారాయణరెడ్డి, ఆకుల రామకృష్ణ, గుత్తుల పట్టాభిరామారావు, చిలువూరి సతీష్‌రాజు, వెలగల శ్రీనివాసరెడ్డి, బీజేపీ నాయకుడు నాని తదితరులు పాల్గొన్నారు.

పుదుచ్చేరి వెళ్లిన ఎన్ఆర్ కాంగ్రెస్ నాయకులు

యానాం, ఏప్రిల్ 5: ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన యానాం నాయకుల బృందం శుక్రవారం పుదుచ్చేరి పయనమైంది. పుదుచ్చేరి లోక్‌సభ ఎన్డీఏ అభ్యర్థి నమశ్శివాయకు మద్దతు ఇచ్చే అంశంపై ఆయనతో పాటు సీఎం రంగసామితో భేటీ అవుతారు. యానాంకు సంబంధించిన పెండింగు అంశాలపై ఎన్డీఏ అభ్యర్థి ఇచ్చే హామీలపై చర్చిస్తారు.

స్పోర్ట్స్ అథారిటీ శిక్షణకు శశికళ ఎంపిక



అమలాపురం టౌన్, ఏప్రిల్ 5: స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ఏలూరులో నిర్వహించే వెయిట్ లిఫ్టింగ్ కోచింగ్ సెంటర్‌కు అమలాపురం హెల్త్-ఫిట్‌నెస్ జిమ్ వెయిట్ లిఫ్టింగ్ క్రీడాకారిణి యు.శశికళ ఎంపికైనట్టు కోచ్ కంకిపాటి వెంకటేశ్వరరావు తెలిపారు. ఈ మేరకు స్పోర్ట్స్ అథారిటీ నుంచి శుక్రవారం ఉత్తర్వులు అందాయి. శశికళను కోనసీమ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు యెనుముల కృష్ణపద్మరాజు, వంటెద్దు వెంకన్నాయుడు, దొమ్మేటి వెంకటరమణ, నగభేరి కృష్ణమూర్తి, గారపాటి చంద్రశేఖర్, పీఈటీ వి.బుజ్జి తదితరులు అభినందించారు.



ముస్లింలకు రంజాన్ తోఫా

ద్రాక్షారామ, ఏప్రిల్ 5: రామచంద్రపురం మండలం వెలంపాలెంలోని షాబాజియ జామియా మసీదులో అల్విదా జమ్మా సందర్భంగా వృద్ధులు, వితంతువులు, పేదలకు రామచంద్రపురం అసెంబ్లీ కూటమి అభ్యర్థి వాసంశెట్టి సుభాష్ రంజాన్ తోఫా అందజేశారు. టీడీపీ నాయకుడు టేకుమూడి సత్యనారాయణ, జనసేన నాయకుడు సయ్యద్ ఫాజిల్, టీడీపీ నేత పితాని వీరభద్రరావు పాల్గొన్నారు.

నేటితో ముగియనున్న పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్

యానాం, ఏప్రిల్ 5: యానాం నియోజకవర్గంలో ఈ నెల 19న జరగనున్న పుదుచ్చేరి ఏకైక లోక్‌సభ ఎన్నికకు సంబంధించి పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ ప్రక్రియ శనివారం ముగుస్తుందని యానాం సహాయ ఎన్నికల అధికారి ఆర్.మునిస్వామి శుక్రవారం తెలిపారు. 85 సంవత్సరాలు పైబడిన వారు, దివ్యాంగులు 302 మంది దరఖాస్తు చేసుకోగా ఇప్పటివరకు 279 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారన్నారు.

వైభవంగా ఉమారాజలింగేశ్వరస్వామి కల్యాణం

ఉప్పలగుప్తం, ఏప్రిల్ 5: గోపవరంలో శ్రీఉమారాజలింగేశ్వరస్వామి కల్యాణం శుక్రవారం వైభవంగా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తిలకించారు. అనంతరం భారీ అన్నసమారాధన చేశారు.

నూకాలమ్మ ఆలయానికి ఏసీ బహూకరణ

మామిడికుదురు, ఏప్రిల్ 5: మామిడికుదురు గ్రామ దేవత నూకాలమ్మ అమ్మవారి ఆలయానికి స్థానికుడు ఈలి రాంబాబు రూ.35వేలు విలువ చేసే ఏసీని శుక్రవారం ఆలయ కమిటీకి అందజేశారు. నయినాల కన్నా, మెండా బాబ్జీ, కోలా సురేష్, నయినాల శ్రీరామ్, కేషూరి సతీష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారి ఆరోగ్యానికి ఆర్థిక సాయం

అంబాజీపేట, ఏప్రిల్ 5: లక్కవరానికి చెందిన రెండు రోజుల బాబు అమలాపురం శ్రావణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న అంబాజీపేట ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ ఆర్గనైజేషన్ సంస్థ సభ్యులు బాబు కుటుంబ సభ్యులకు రూ.15,200 సాయం అందించారు.

ఓడలరేవు బీవీసీలో రెండు రోజుల శిక్షణ

అల్లవరం, ఏప్రిల్ 5: ఓడలరేవు బీవీసీ ఇంజనీరింగ్ కళాశాలలో 'కంప్యూటేషనల్ ఇన్నోవేషన్-ఎమర్జింగ్ ట్రెండ్స్' అంశంపై రెండు రోజుల పాటు శిక్షణ తరగతులు నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన కాకినాడ జేఎన్టీయూ కంప్యూటర్ సైన్సు విభాగాధిపతి, డైరెక్టర్ డాక్టర్ ఎ.కృష్ణమోహన్, నైజీరియా మాడుగో యూనివర్శిటీ ప్రొఫెసర్ ఉమర్ మహ్మద్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వివరించారు. వివిధ దేశాల నుంచి వచ్చిన 120 పరిశోధనా పత్రాలను పరిగణలోకి తీసుకున్నారు. కళాశాల సెక్రటరీ బోనం కనకయ్య, చైర్మన్ బోనం కృష్ణసతీష్, ప్రిన్సిపాల్ డాక్టర్ వీఎస్‌ఏ చంద్రమౌళి, టీవీ జనార్దనరావు, పి.సుబ్బారావు, డాక్టర్ జె.జెనా పాల్గొన్నారు.

స్వగ్రామంలో ఎన్నికల ప్రచారానికి వైసీపీ ఎమ్మెల్యే డుమ్మా!

మామిడికుదురు, ఏప్రిల్ 5: పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు స్వగ్రామంలో శుక్రవారం జరిగిన ఎన్నికల ప్రచారానికి గైర్హాజరయ్యారు. ఆయన వైసీపీలో కొనసాగుతారో లేక పార్టీ మారే యోచనలో ఉన్నారా అని స్థానికంగా చర్చ జరిగింది. ఎమ్మెల్యే డుమ్మా కొట్టినప్పటికీ అభ్యర్థి విప్పర్తి వేణుగోపాలరావు స్థానిక నాయకులతో కలిసి ప్రచారం చేశారు. ఎంపీటీసీ జాలెం అనూష, నెల్లి దుర్గాప్రసాద్, కుసుమ మహలక్ష్మమ్మ, నాయకులు కొమ్ముల రాము, జక్కంపూడి వాసు, కడలి శ్రీను పాల్గొన్నారు.

విశ్వరూప్ ప్రచారం

అల్లవరం, ఏప్రిల్ 5: మండలంలోని సామంతకుర్రు, ఎస్.పల్లిపాలెం గ్రామాల్లో అమలాపురం అసెంబ్లీ వైసీపీ అభ్యర్థి పినిపె విశ్వరూప్, ఎమ్మెల్సీ బొమ్మి ఇజ్రాయిల్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఎంపీపీ ఇళ్ల శేషగిరిరావు, జడ్పీటీసీలు కొనుకు గౌతమి, గెడ్డం సంపదరావు, కొనుకు బాపూజీ, తిక్కా వెంకటప్రసాద్, సుందరనీడి సాయి, కొల్లు వెంకటరమణ, నాగేశ్వరరావు, కర్రి సత్యశ్రీనివాస్, కేవీ రాజు, అంగాని రామారావు తదితరులు పాల్గొన్నారు,

రెండు రోజుల్లో ముగియనున్న ఉత్సవాలు

అంతర్వేది, ఏప్రిల్ 5: సఖినేటిపల్లి మండలం కేశవదాసుపాలెం గ్రామం మెండుపాలెం (చినకొల్లేరు)లో వెలసియున్న శ్రీపెద్దింట్లమ్మ వారి తీర్థ మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. ఇవి ఈ నెల 8వ తేదీతో ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. వచ్చిన వారందరికీ భోజనం, వసతి, నీరు సదుపాయాలు కల్పిస్తున్నామన్నారు.